# నిమఘ్నతను ప్రోత్సహించడం

ఏ నిర్వహణలోనైనా, 90 శాతపు పని సభ్యులలో 10 శాతంవలన జరిగింప బడుతుంది. రోటరీ క్లబ్బు యొక్క గాని, లేదా PTA యొక్కగాని నాయకులకు బాధకరంగాను, అనుకూలతగాను ఉంచవచ్చుగాని, ప్రభువు సంఘానికి అట్టిది వినాశకరంగా ఉంటుంది. ఏ స్థానిక సంఘం యొక్క విజయంలోనైనా, నిమగ్నత అనేది అవసరం, అయితే దాన్ని సాధించడం కంటే ఎక్కువ కష్టమయ్యిందేదీ లేదు. సంఘ నాయకులకు అది దిట్టమైన సవ్వాలుగా నిలిచియుంటుంది.

### నిమఘ్నత: ఎందుకు?

సంఘం యొక్క పనిలో నిమగ్నత ఎందుకు ప్రాముఖ్యమైనది?

#### అది సంతోషానికి తాళపు చెవి

మొదటిగా, పనిలో నిమఘ్నులై యుండడమనేది క్రైస్తవ జీవితానికి ఆనందదాయకంగా ఉంటుంది. ఆసక్తి కలిగియుండి తాము చేయగలిగిన పనులయందు ప్రభువును సేవించుతూ స్థానిక సంఘంలో చురుకుగా ఉండేవారు తమ విశ్వాసమునందు ఆనందిస్తూ, స్థానిక సంఘంలోని తమ సభ్యత్వాన్ని బట్టి సంతృప్తి కలిగియుంటారు. “సోమరి చేతులు సాతాను యొక్క ఆట వస్తువులు” అనే సామెత సంఘంలో తరచుగా నిజమైయుంటుంది.

#### సంఘ అభివృద్ధికి  తాళపు చెవి

రెండవది, నిమఘ్నత సంఘ అభివృద్ధికి తాళపుచెవి. ఏ నిర్వాహణలోనైనా, వ్యక్తులు చురుకుగా పాలుపొందడంవలన విజయం కలుగుతుంది. నెహెమ్యా నాయకత్వంలో, యెరూషలేము గోడలు నిర్మించబడ్డాయి; ఎందుకంటే, “పని చేయుటకు జనులు మనస్సు కలిగియుండిరి” (నెహెమ్యా 4:6). ఇశ్రాయేలీయుల కొద్దిమంది సైన్యం, గిద్యోను నాయకత్వంలో మహా గొప్ప మిద్యానీయుల సైన్య సమూహాన్ని పారద్రోలింది ఎందుకంటే, “ప్రతివాడును తన చోటులో నిలిచియున్నాడు” (న్యాయాధి. 7:21). అలాటిదే సంఘంలో కూడా; ప్రజలు ఎంత చురుకుగా పని చేస్తారో, సంఘం అంతగా ఎదుగుతుంది. మిషన్ ఏరియాల్లో సంఘ అభివృద్ధికి

వ్యక్తులు సువార్త ప్రకటనలో పాల్గొనడమనేది ప్రధాన పాత్రవహిస్తుందని చర్చ్‌గ్రోత్ మూవ్‌మెంట్ స్థాపకుడైన డోనాల్డ్ మెక్‌గార్వన్ అన్నాడు. అనేకమైన పరిస్థితుల్లో – క్రొత్త నిబంధన సూత్రాలను అమలు పరచి సంఘ అభివృద్ధిని స్టడీచేసిన మెక్‌గార్వన్ ఈ నిర్ణయానికి చేరుకున్నాడు. ఆది సంఘం ఎందుకు అభివృద్ధి చెందింది? దాని యొక్క గొప్ప సువార్తికులను బట్టియా? గొప్ప మిషనెరీలను బట్టియా? దీర్ఘదృష్టిగల గొప్ప నాయకులను బట్టియా? అవన్నీ కొంతవరకు మాత్రమే. ప్రాథమికంగా, వ్యక్తులుగా క్రైస్తవులు ఎక్కడకు వెళ్లితే అక్కడ "సువార్త వాక్యము" ప్రకటించారు (అపొ. 8:4). అలెగ్జాండ్రియా, రోము అనే గొప్ప సంఘాలు అపొస్తలులు బోధించడం చేత ఆరంభించబడ్డవి కావు, కాని పేర్కొనబడని విశ్వాస వీరుల యొక్క నిర్విరామ కృషివలన అవి ఆరంభించబడ్డాయి. వారు అక్కడికి వెళ్లి, తమ జీవనోపాధి కొరకు పని చేసి కొంటూ తమ పొరుగు వారికి క్రీస్తును గూర్చి చెప్పడం వల్లనే అలా జరిగింది. అలాగే, నేటి ప్రపంచంలో కూడా, రూల్ ప్రకారం, సంఘ పరిచర్యలో నిమఘ్నులైన సభ్యుల ప్రయాసలకు అనుబంధంగా ప్రభువు సంఘం అభివృద్ధి చెందుద్ది.

ఒకవేళ సహోదరుడు ఫ్లావిల్ ఈక్లీచే[1] కనుగొనబడినవి ఎక్కువ గుర్తింపు గలవై యుండవచ్చు; ఆయా పాత్రలు వహించుతూ, సభ్యులు పాల్గొనిన మేరకు స్థానిక సంఘం అభివృద్ధి చెందడం మాత్రమే గాక, సంఘపు, పనిలో పాలుపొందడానికి ఎంత ఎక్కువగా పాత్రలను సభ్యులు వహించగలరో, అంత ఎక్కువగా సంఘం అభివృద్ధి చెందుతోంది.

### నాయకత్వం యొక్క లక్ష్యం

మూడవది, ప్రతి సభ్యుని పనిలో దించడమనేది నాయకత్వం యొక్క ప్రధాన లక్ష్యమై యుంటుంది. నాయకుల యొక్క ఉద్దేశం తామే స్వయంగా సంఘం యొక్క పనిలో దిగడం కాదు. దేవుడు తమకు ప్రసాదించిన తలాంతును ఉపయోగించుతూ, సభ్యులు సంఘానికి సేవ చేసేలా చేయడమే వారి లక్ష్యం.

## నిమఘ్నత: ఎలా?

ఇంతవరకు చెప్పబడినదాని విషయంలో ఎవరును సమ్మతించకపోరు. సంతోషకరమైన సభ్యత్వానికిని, అభివృద్ధిచెందే సంఘానికి తాళపుచెవి పనిలో నిమఘ్నతయేననియు, సంఘ నాయకుల యొక్క పని సభ్యులను పనిలో దించడమేననియు మనకందరికి తెలుసు.

ఇంతకు సమస్యఏమంటే – సంఘం యొక్క పనిలో సభ్యులను దించడం చాలకష్టం. కొన్ని సార్లు సంఘ నాయకులు ఈ విషయంలో విఫలమౌతారు. పనిలో చిక్కుబడేలా ప్రేరేపించే ప్రయాసల్లో, అనేకమంది సభ్యులు కేవలం ప్రేక్షకులుగానే నిలిచి యితరులు పని చేస్తుంటే చూస్తారు. అందువలన, "ఎలా?" అనే ప్రశ్న బహు ప్రాముఖ్యమైనదై యుంటుంది.

సభ్యులను ఎలా పనిలో దించాలనే దానిగూర్చి యిచ్చే ఏ సలహాలైనా తాత్కాలిక మైనదిగానే ఉంటుంది; ఏ ప్లానుకూడా విజయవంతంగా ఉంటుందనే గ్యారంటీ ఏమీ లేదు. అయినా, పరిష్కారానికి కొన్ని మార్గాలు ఆలోచనకు పాత్రమైయుంటాయిగదా?

## సరియైన దృక్పథం

మొదటిగా, సమస్యయొక్క సరియైన గ్రహింపు సంఘ నాయకులు పెంపొందించుకోవాలి. ప్రత్యేకంగా, వారు ఈ క్రింది వాటిని గుర్తించి తీరాలి:

(1) సభ్యులనందరిని వారు పనిలో దించలేరు గనుక, ఎవరు పనిలో ప్రవేశించారో వారి విషయమై వారు కృతజ్ఞత కలిగియుండాలి. నిరాశ అనేది మంచి నాయకత్వానికి పరమ శత్రువు. తాను నిరాశపడేలా తన్నుతాను అప్పగించుకొన్నట్టయితే, అతడే నిష్ఫలుడుగాను, చురుకుదనం లేనివాడుగాను మారిపోతాడు, లేదా అతని నిరాశతో యితరులను సహా నిరాశపరచేవాడౌతాడు.

(2) తరచుగా, సంఘ నాయకులకు ఎరుక లేకుండగనే వ్యక్తిగతంగా సభ్యులు ప్రభువు యొక్క పనిలో జొరబడియుంటారు. సంఘానికి వస్తున్న విజిటర్స్‌ను ఏదో విధంగా కాంటాక్ట్ చేస్తూ, ఆస్పత్రులను దర్శించుతూ, పలు విధాలుగా మిషన్ ప్రయాసలను సపోర్టుచేస్తూ, క్రీస్తు నామంలో తమ పొరుగు వారికి మేలు చేస్తూ వారు ఉండవచ్చు. తాము ఏర్పాటు చేసిన "సంఘ కార్యక్రమం" లో వీరు జోక్యం పుచ్చుకున్నట్టు కనబడనందున, సంఘపు పనిలో వీరు పాలుపుచ్చు కొనడంలేదని పెద్దలు, సువార్తికుడు తలంచే వీలుంది కూడా.

(3) (కుటుంబం పరిస్థితి, వ్యాధి, వగైరాలను బట్టి) కొందరు సభ్యులైతే నిజంగానే వారికున్న పరిస్థితిని బట్టి, కొన్ని ప్రోగ్రాములలో కలిసికోలేరు. సంఘపు పనియొక్క కార్య క్రమాలలో కొందరు కలిసికొనలేనందుకు సంఘ నాయకులు త్వరపడి వారికి తీర్పు తీర్చకూడదు.

(4) కొంతమంది సభ్యులైతే సంఘం యొక్క ప్రతి కార్యక్రమంలో పాలు పొందలేని వారుంటారు. అలా పాలుపొందగోరితే వారి కుటుంబాన్ని అలక్ష్యం చేసినట్టు ఔతుంది. కొన్ని సార్లు, చిన్నబిడ్డలు, కుర్రవాళ్లు, వృద్ధులైన క్రైస్తవులకు వారివారి పని ధర్మాలుంటాయి. గనుక ఏ రెండు గుంపులను కలిపి కాలప్రమాణ కార్యక్రమాలను తయారు చేయరాదు: సంఘ కార్యక్రమంలో పాల్గొనే వ్యక్తి వారాల తరబడి కుటుంబానికి సమయంలేని పరిస్థితిలో మిగిలిపోవచ్చు.

## సరియైన ఉపదేశం

తలాంతుల విషయంలో బైబిలు ఏమని బోధిస్తుందో దానినే సంఘ నాయకులు ఉపదేశింపవలసియుంటారు. సభ్యులు సంఘం యొక్క పనిలో పాలుగలవారై యున్నారంటే కేవలం "ఆరాధనలో నడిపించడం"లో పాలుపొందడం మాత్రమే కాదనే వాస్తవం అందులో చేర్చబడాలి. అందులో ఈ క్రింది వాటిని ఉపదేశించడం చేర్చబడింది:

(1) తలాంతులన్నీ దేవునినుండి కలిగినవే. "శ్రేష్ఠమైన, ప్రతి ఈవియు, సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై జోతిర్మయుడగు తండ్రి యొద్దనుండి వచ్చును" (యాకోబు 1:17బి).

(2) ప్రతి క్రైస్తవునికి ఒకటిగాని, అంతకు మించిగాని తలాంతులుంటాయి. "తలాంతులేని" వాడు సభ్యులలో ఎవడూ ఉండడు, తలాంతుల ఉపమానంలోని వారివలె (తలాంతు అంటే కొంతసొమ్ము). "తలాంతు యివ్వబడని" సేవకుడు ఎవడూలేడు, (మత్తయి

25:15).

(3) మనలను మనమే గొప్ప చేసికొనకుండ క్రైస్తవులుగా మనం మన తలాంతులను గుర్తించాలి. పౌలు రోమీయులను యిలా కోరాడు, "తన్ను తాను ఎంచుకునే దానికంటే ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాసం పరిమాణ ప్రకారము, తాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగిన రీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి మీలో నున్న ప్రతివానితోను చెప్పుచున్నాను" (రోమా 12:3). మనలను గూర్చి తేలికగా ఆలోచించుకొమ్మనిగాని, లేదా మన తలాంతులను ఉపేక్షించుకోమనిగాని యిది బోధించడం లేదు. కాని, మన తలాంతులను సరిగా లెక్క చూచుకొనుమనియు, వాటి విషయంలో గర్విష్ఠులు కాకుండవలెననియు యిది బోధిస్తుంది.

(4) క్రైస్తవులు వెవ్వేరైన తలాంతులు యివ్వబడిన వారైయున్నారు.

(5) ప్రతి తలాంతును ప్రాముఖ్యమైనదే. ఒకడు తన తలాంతుతో ఏమి జరిగిస్తాడో అది తక్కిన వారి మీద తన ప్రభావాన్ని కనుపరచేలా క్రైస్తవులు కలిపి కట్టబడ్డారు. ఒకడు బాధ పడినప్పుడు అందరు బాధింపబడతారు, ఒకడు జయించునప్పుడు అందరు ఆనందిస్తారు (1 కొరింథీ. 12:25, 26). తమకున్న వివిధములైన తలాంతులతో శరీరమునకున్న కార్యక్రమాలను అవయవాలు సాధ్యం చేస్తాయి.

(6) అవి ఏవైనా సరే, అవి సంపూర్ణంగా వినియోగింపబడేలా, క్రైస్తవులముగా మనము మన తలాంతులను సద్వినియోగం చేయాలి (రోమా 12:6-8). మనకున్నవి మనం ఉపయోగించుకోనన్నా ఉపయోగించుకోవాలి, లేదా వాటిని పోగొట్టుకోనన్నా పోగొట్టుకోవాలని తలాంతును గూర్చిన ఉపమానం ఉపదేశిస్తుంది! మన సామర్థ్యాలను యింకా వృద్ధి చేసికోవలసిందిగా కూడా అది గుప్తం చేస్తుంది.

(7) రెండు ఉద్దేశాల కొరకు మన తలాంతులను మనం ఉపయోగించుకోవాలి. (a) దేవుని మహిమపరచడానికి, (b) సహోదరులకు సహాయంచేయడానికి, "దేవుని నానావిధమైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, యొక్కొక్కడు కృపా వరములు పొందినకొలది యొకనికొకడు ఉపచారము చేయుడి ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యము నొంది చేయవలెను" (1 పేతురు 4:10, 11).

(8) మన తలాంతులను మనము ఎలా ఉపయోగించామో దాని విషయమై లెక్క చెప్ప వలసినవారమై యుండాలని దేవుడు మనలను కోరుతున్నాడు. మనము గృహ నిర్వాహకులం (1 పేతురు 4:10), మరియు గృహనిర్వాహకుడు తన గృహనిర్వాహకత్వాన్ని గూర్చి లెక్క చెప్పవలసినవాడై యుంటాడు (1 కొరింథీ. 4:2).

(9) సంఘాన్ని బలపరచేలా సభ్యులు తమ తలాంతులను వినియోగించునట్లు సంఘ నాయకులు సాధ్యం చేయాలి.

## ప్రోత్సాహకరమైన పరిసరము

సభ్యులు తమ తలాంతులను స్వతంత్రంగా ఉపయోగించుకొనేలా సంఘ నాయకులు వాతావరణాన్ని పెంపొందించ వలసిన అవసరముంది. ప్రోత్సాహకరమైన వాతావరణం -

ఐక్యత, స్నేహబంధము, సహవాసము, సంతోషము, అన్యోన్య గౌరవం, నిరంతరం బలపరచు కొనడం అనే వాటిచే నింపబడుతుంది. అన్నిటికిపైన, ప్రయత్నించి కూడా విఫలమయితే ఫరవాలేదన్న వాతావరణం సంఘానికి అవసరమౌతుంది.

నీవు చేసిన ఆఫీసులో గాని షాపులోగాని అగౌరవంగా చూడబడ్డావు లేదా అభినందన లేకుండ పని చేస్తున్నట్టు ఊహించు: నీకు చేతనైనదంతా చేయడానికి నీవు కోరతావా? అలాగే, సంఘము కలహాలకు చోటైయున్నప్పుడు లేదా సభ్యులు అమర్యాదగాను, అభినందనలేకుండ చూడబడినప్పుడు, లేదా లక్ష్యపెట్టబడనప్పుడు సభ్యులు అధికంగా పని చేసేలా నాయకులు ఎదురు చూడలేరు.

నాయకులు అనుకూలమైన వాతావరణాన్ని ఎలా సృష్టింపగలరు? ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని వృద్ధి చేయడానికిగాను యిక్కడ కొన్ని సలహాలు యివ్వబడ్డాయి:

(1) సంఘంలోని ప్రతి ఒక్కరు ప్రాముఖ్యమైన వారనే విషయాన్ని అతడు లేక ఆమె గ్రహించేలా చేయాలి. సంఘంలో ప్రతిఒక్కరు తనను పేరుతో ఎరగడం యిందు చేర్చబడి యుంటుంది.

(2) సభ్యుల మధ్య ప్రేమతో కూడిన సంబంధాలు నెలకొనేలా చూడాలి. వ్యత్యాసాలున్నా, బలహీనతలున్నా; ప్రేమతో ఒకరినొకరు అంగీకరించడం చేర్చబడి యుంటుంది. ఉదార బుద్ధితో మెచ్చుకొనడం, అభినందించడం అందులో ఉంటుంది; నింద, లేక వ్యంగ్యం తక్కువై పోతుంది; ఒకరినొకరు సహించుకొనడం ఒకరినొకరు క్షమించడం జరుగుతుంది. ఈలాటి బాంధవ్యాన్ని కలిగించడానికి మార్గం: కలిసి యింటింట భోజనంచేయడం, సభ్యులు ఒకరి నొకరు తరచుగా కలిసికొనడం, చర్చి బిల్డింగ్ వద్ద కలిసి భోజనం చేయడం వంటి అవకాశాలను కల్పించాలి. మనమొకరి నొకరంగా బాగా ఎరిగి యున్నట్టయితే, మన మొకరికొకరం ప్రేమిస్తూ, ఒకరినొకరు అభినందించుకొంటారు.

(3) సంఘమును గూర్చి నిశ్చయమైన స్వభావం కలిగియుండేలా సభ్యులకు సహాయం చేయాలి. బహిరంగంగా సమాచారం అందించడం నిశ్చయమైనదిగా ఉండాలి, అది రూలు. సాధ్యమైనంతవరకు, సంఘంచే జరిగింపబడేది యావత్తు, శ్రేష్ఠమైనదై యుండాలి. అనేక స్థానిక సంఘాల్లో, తక్కువగా సాధించింది – దానివెంట నిరాశ – ఆ తరువాత తక్కువ సాధన – అనేవి చక్రంలా చుట్టివస్తాయి. ఈలాటి చక్రం విరువబడాలి. నమ్మకమైన ప్రయాసయందు దేవుడు ఆనందిస్తాడన్న విషయం నొక్కి చెప్పడం ద్వారా ప్రోత్సాహం కలుగుతోంది.

**తగిన ఉదాహరణలు**

పనియందు మునిగియుండడంలో నాయకులు ఆదర్శప్రాయులుగా ఉండాలి. అనేక సంఘ కార్యక్రమాలలో సభ్యులు పనికలిగి యుండాలంటే, తమ నాయకులు అందులో ముమ్మరంగా ఉండాలని వారు ఎదురు చూస్తూ ఉంటారు. అటు సువార్తికులు, పెద్దలు శ్రేష్ఠమైన ఆదర్శాలుగా ఉంటారు (1 పేతురు 5:3). ఒక వ్యక్తి యిలా అన్నాడు, "స్వభావలక్షణాలు ఉపదేశాలకంటే ఎక్కువగా పట్టబడతాయి." నాయకులు దాసుని స్వభావాన్ని కనుపరచితే, తన్ను అనుసరించేవారు ఆ స్వభావ లక్షణాన్ని "పట్టుకునే" అవకాశముంటుంది.

## తగిన పరిచర్య ధర్మాలు

సభ్యుల యొక్క సామర్థ్యాలను కనుగొనడానికి నాయకులు (1) తమ తలాంతులను, అభిలాషలను, తర్ఫీదును కనుపరచే సర్వేను ఉపయోగించడం, (2) సభ్యులు ఏమి చేయడానికి తమ యిష్టాన్ని కనుపరచుతారో, లేక చేయగలుగునట్లు చెప్పుతారో వినడానికి లేక గమనించి కనుగొనడానికి మెలకువగా ఉండడం, (3) తమ తలాంతులను కనుగొనడానికిని, వాటిని వృద్ధిపరచుకొనడానికిని సభ్యులకు అవకాశం కల్పించడం అనే వాటిని వినియోగించవచ్చు.

స్థానిక సంఘంలో ఏలాటి పరిచర్య ధర్మాలు లభ్యమౌతాయో కనుగొనడానికిగాను ఒక జాబితా సంఘ నాయకులు తయారుచేసి, చేయవలసిన పనులేవి, యింకా జొరబడవలసిన పనులేమున్నాయి అనేది కనుక్కోవాలి. తరచుగా, తక్షణమే బయటపడని అవకాశాలు సేవచేయడానికి ఉంటాయి. ఉదాహరణకు, సంఘం యొక్క విద్యా కార్యక్రమానికి ఉపదేశకులు మాత్రమేగాక, పరిపాలనకు, సాహిత్యానికి, సెక్రటెరీ తలాంతులు గలవారు కూడా అవసరమైయుంటారు. తాను చేయగల పని ప్రతివానికి ఉండేలా సాధ్యపడునట్లు వేసిన జాబితా యొక్క ఫలితం – బయలు పరచవచ్చు.

పరిచర్య ధర్మాలు లేక తాము సేవచేయడానికి అనుకూలమైన పనులు, వాటికి సంబంధించిన అధికారము అనే వాటిని గూర్చి స్థానిక సంఘాన్ని అడగడం మరోరకమైన మార్గమైయుంటుంది. అప్పుడు వాటిని జరిగించేలా వాటిపై వారిని నియమింపవచ్చు.

అప్పుడు, సంఘ నాయకులు, ప్రత్యేకించి ఏయే పనులు చేయాలో లేక ఏవేవి చేయబడుతున్నాయో సభ్యులందరిలో ఎరుక చేయాలి. సేవచేయడానికి ఉన్న అవకాశాలను గూర్చి స్థానిక సంఘానికి ఎరుక పరచడమే పనిలో ఎక్కువగా మునిగిపోయేలా నాయకులను చేస్తుంది.

## సభ్యులకు ఉద్దేశాన్ని కల్గించడం

పనిలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి, ఉద్దేశాన్ని కలిగించే తగిన పద్ధతులను సంఘ నాయకులు వినియోగించాలి.[2] ఉద్దేశం కలిగించడానికి కావలసిన దానిలో ఎక్కువ భాగం సరియైన "వాతావరణాన్ని" కలిగించడం అనేది జమచేస్తుంది, అయితే, అంతా అదే జరిగించకపోవచ్చు. ఉద్దేశం కలిగించడానికి నాయకులు ఏమి చేయగలరు? (1) ప్లానింగ్‌లో మాత్రం, స్థానిక సంఘం పాల్గొనే కార్యక్రమాన్ని ఎంత తేలిగ్గా అంటే అంత తేలిగ్గా చేయగలరు. (2) ప్రోగ్రాం యొక్క నిర్మాణంలోను ప్లానింగ్‌లోను సభ్యులను పనిలో దించవచ్చు, లేదా యింకా వేరైన మార్గంలో వారి ప్రాముఖ్యమైన అభిలాషను పెంచ ప్రయత్నించవచ్చు–అప్పుడు అది "మన" ప్రోగ్రాం అనే విధంగా కన్పించేలా చేయవచ్చు. (3) ప్రోగ్రామును గూర్చి తలంచినది మొదలుకొని అది ప్రారంభమయ్యేవరకు అన్ని సంగతులు సభ్యులకు తెలియజేస్తూనే ఉండవచ్చు. (4) దాన్ని పెంపొందింపజేసే విషయాలను అత్యధికంగా తెలుపవచ్చు. (5) ఎడ్వర్ టైజ్‌మెంట్ బాగా చేయవచ్చు. బయట జనానికి తెలపడానికి చేసే ఎడ్వర్‌టైజ్‌మెంట్ సహితం సభ్యులను ప్రేరేపించవచ్చు. (6) సభ్యులకు అర్థసహితంగా ఉండే ఏదో ఒక దానిలో వారు పని చేయ బూనేలా విన్నపాలను చేయవచ్చు: అవి వారి అవసరతలను ఎలా తీర్చతాయి? (7) ప్లాను చేసిన కార్యక్రమంలో, ప్రజలకు నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలను, హద్దులను వారు

మనస్సునందుంచుకోవాలి. (8) బహిరంగ ప్రకటనలు చేసేదానికి బదులు జనులతో వ్యక్తిగతంగా వారు మాట్లాడవచ్చు.

## ముగింపు

సంఘం పనిలో లీనమై పోవాలనే చిత్రానికి శ్రేష్ఠమైన ఉదాహరణ శరీరం. నడుస్తున్న మానవ దేహాన్ని గూర్చి ఊహించు. విజయవంతంగా నడవడానికి – దాదాపు దేహంలోని ప్రతి అవయవము – కేవలం కాళ్లు, పాదములు మాత్రమే కాదు, చేతులు భుజాలు, మెడ, గుండె, ఊపిరితిత్తులు, కండ్లు, మెదడు – దేహంలో మిగిలిన అవయవములన్నీ – వాటి వాటి పనులు చేయాలి. ఒకే కాలు గల, లేక చేతులులేని, లేదా ఊపిరితిత్తులు సగం సామర్థ్యంతో పని చేసేవారుకూడా నడుస్తారనుకో, అయితే, అలాటిది దేహం యొక్క వికలాంగమైనదై యుంది. దేహం తన సామర్థ్యమంతటితో పని చేస్తుందంటే, దానిలోని ప్రతి భాగము క్రమ బద్ధంగా పని చేయాలి. అలాగే, కేవలం కొద్ది మంది సభ్యులే పని చేసే సంఘం కుంటుబడి యుండవచ్చు, కాని, విజయాన్ని సాధించాలంటే ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయాలి. ఎఫెసీ. 4:15, 16 యిలా అంటుంది,

> ... ప్రేమకలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మన మన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సై యున్నాడు, ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణం చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలువలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.

ప్రతి అవయవము తనతన పరిమాణము చొప్పున పని చేస్తూంటే, శరీరము ఎదుగుతూ ప్రేమయందు తన్ను తాను నిర్మించుకొంటూ ఉంటుంది! ప్రతి సభ్యునికి క్రిందచెప్పబడిన స్వభావ లక్షణం ఉండడం యుక్తమైయుంటుంది.

> నేను ఒక్కడనే
> అయితే నేను ఒక్కడను
> నేను సమస్తాన్ని చేయలేను
> అయితే నేను కొంత చేయగలను
> మరియు నేను చేయగలిగిందేదో,
> దానిని దేవుని కృపవలననే చేయగలను

---

సూచన

[1]Flavil R. Yeakley, Jr., *Why Churches Grow,* 3d ed. (Broken Arrow, Okla,: Christian Communications, 1979), 42-45. [2]Coy Roper, "Motivation," 78-84 చూడు.